

పెద్దపల్లి టౌన్ : మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్‌మమతారెడ్డి



పెద్దపల్లి టౌన్ : కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ మమతారెడ్డి



పెద్దపల్లి రూరల్ : ఆలయంలో పూజలు చేస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు

# కాంగ్రెస్‌కు మరోసారి భంగపాటు తప్పదు

- ఆరు కాదు..అరవై గ్యారంటీలు ఇచ్చినా ఆ పార్టీని ప్రజలు నమ్మరు
- దాసరి మనోహర్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి
- పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి



సుల్తానాబాద్‌రూరల్: శాస్త్రీనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న దాసరి పుష్పలతారెడ్డి, నాయకులు

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 29: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మూడోసారి భంగపాటు తప్పదని పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి తరపున పట్టణంలోని ఐదో వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. ఆరు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలోకి రావని తెలిసే అమలుగాని హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలు చేస్తున్నదని అన్నారు. ఆరు కాదు..అరవై గ్యారంటీలు ఇచ్చినా తెలంగాణలో అధికారంలోకి రాదని ఎద్దేవా చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడ కౌన్సిలర్లు పెంచాల రమాదేవి-శ్రీధర్, పెద్ది గీతాంజలి-వెంకటేశ్, లైశెట్టి భిక్షపతి,పూదరి చంద్రశేఖర్, దేవనంది రమాదేవి, పైడ పద్మ-రవి, రెవెల్లి స్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజుకుమార్, నాయకులు కుక్క కనకరాజు, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**'కారు' గెలిస్తేనే సంక్షేమ ఫలాలు...**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 29: అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్న బీఆర్ఎస్ కారుగుర్తును గెలిపించుకుంటేనే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుర్రాంపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అనంతరం ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే పెద్దపల్లి నియోజకవర్గం అన్ని విధాలా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదిరెడ్డి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ మాదిరెడ్డి తిరుపతిరెడ్డి, పెద్దపల్లి సింగిల్‌విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ మామిడి తిరుపతి, మాజీ సర్పంచ్ మామిడి ఓదెలు, నర్సింహారెడ్డి, పల్లె శ్రీనివాస్‌రెడ్డి ,నాయకులు పాల్గొన్నారు. మండలంలోని రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సభ్యులతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని గ్రామశాఖ అధ్యక్షుడు అంతగిరి కొమురయ్య, ఒడ్నాల శంకర్, బొడ్డు చంద్రయ్య యాదవ్, బొడ్డపల్లి కనుకయ్య, కల్లెపల్లి సతీశ్, గాండ్ల సతీశ్, డొంకెన రమేశ్, ఎనుగుల మల్లయ్య, ఎనుగుల సదయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

**మనోహర్‌రెడ్డిని గెలిపించాలి**

ఎలిగేడు, అక్టోబర్ 29: మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దాసరి మనోహర్‌రెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎలిగేడు,నారాయణపల్లి, లాలపల్లి, ధూళికట్ట, లోకపేట, నర్సాపూర్, బుర్హాన్‌మియాపేట తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ కు ఓటేస్తే మనం కష్టాల పాలు కాకతప్పదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండిగ రేణుక-రాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి స్రవంతి-మోహన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండాల్ రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి, దేవరనేని వేణుమాధవరావు, ఆర్‌కే రాజా, కప్పల ప్రవీణ్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్29: రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ నూనేటి సంపత్ కోరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాల్వశ్రీరాంపూర్,తారుపల్లి, కూనారం, మంగపేట,పందిల్ల, వెన్నంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొల్లి ప్రేమ్‌కుమార్, మొలుగూరి రవి, రాజేశ్, ఆనంద్, నర్సింహాచారి, ఈర్ల శంకర్, అంబటి నరేశ్, స్వామి, కురబూజ శ్రీనివాస్, రమేశ్, ధర్మల రవి, పాల్గొన్నారు.

**సుల్తానాబాద్‌లో..**

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్29: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి 11వ వార్డులో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సతీమణి దాసరి పుష్పలతారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేగా పదేళ్లలో పెద్దపల్లినియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అంతకు ముందు మహిళలు మంగళహారతితో స్వాగతం పలికి బొట్టు పెట్టి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత-రమేశ్, కౌన్సిలర్లు రేవెల్లి తిరుపతి, పారుపెల్లి జ్ఞానేశ్వరి, పసెడ్ల మమత-సంపత్, వార్డు అధ్యక్షుడు బండ తిరుపతి, నాయకులు పొన్నమనేని స్వరూప, వేయికండ్ల నరేందర్, ముత్యాలు, రాజయ్య, సురేందర్, కనుకయ్య, రఫిక్, వహిద్ ఉన్నారు.

**దేవునిపల్లిలో ప్రచారం..**

దేవునిపల్లిలో సర్పంచ్ లోకిని కోమలత-సారయ్య, ఉపసర్పంచ్ స్వరూప-గంగయ్య, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ పోలవేణి నరేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు అట్ల శ్రీనివాస్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.



పెద్దపల్లి రూరల్: రాఘవాపూర్‌లో నినదిస్తున్న నాయకులు, కార్యకర్తలు



సుల్తానాబాద్‌రూరల్: దేవునిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు



కాల్వశ్రీరాంపూర్ : కూనారంలో ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ సంపత్, ప్రజాప్రతినిధులు


: Summons for settlement of issues:
**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MANTHANI**
**S O. P. NO. 03 of 2023**

Between
**Nallgonda Madana Gopala Sharama** Petitioner
VS
**Nallagonda Purushotham & Others** Respondents.

To,
All concerned. Respondent No.7

**NOTICE:**

Whereas the above named Petitioner has filed a suit Under/ Sec 372 of Indian Succession Act for the amounts in the name of Late Pullaiah lying with respondent no. 5 & 6 branch to the tune of Rs 4.37.601/- (i.e Rs. 89,000/- & Rs. 3,48,601/-) which is covered under the SBI Account bearing no 52187978321 & Union Bank of India (Andhra Bank) Account bearing no. 084310011009345 and the said case stands posted on 22-11-2023 at 10.30 AM before the said court. Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

//By Order of the Court//

Sd/- **KVLN HARI BABU& B. ANJANEYULU**
Advocates, MANTHANI. Cell: 9014222255

: Summons for settlement of issues::
**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MANTHANI**
**S O. P. NO. 03 of 2023**

Between
**Marupaka Ramesh kumar** Petitioner
VS
**Marupaka Pramod & Others** Respondents.

To,
All concerned. Respondent No.11

**NOTICE:**

Whereas the above named petitioner has filed a suit Under/ Sec 372 of Indian Succession Act for the amounts in the name of Late Marupaka Annamma lying with respondent no. 10 branch to the tune of Rs 11,20,000/- with an Accounts No's: 3525836147, 3525842827, 4119587797, 3869294894, 3869277293 & 3479190272 of Rs 2,00,000/-, Rs 2,00,000/-, Rs 2,00,000/-, Rs 2,00,000/-, Rs 2,00,000/- and Rs 1,20,000/ respectively and the said case stands posted on 14.11.2023 at 10.30 A.M before the said court. Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

//By Order of the Court//

Sd/- **KVLN HARI BABU& B. ANJANEYULU**
Advocates, MANTHANI. Cell: 9014222255

**మహారాజ శ్రీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మంథని**
H.M.op.No.68/2022

వీరి మాధ్య
**కోరవేని జ్యోతి** ...వాది
**కోరవేని నరేష్** ...ప్రతివాది

కోరవేని జ్యోతి మరియు కోరవేని నరేష్ భార్య భర్తలు వీరి వివాహం 24/12/2015 నాడు జరిగింది. వీరి వివాహ జీవితంలో ఒక కూతురు కూడా వీరి మధ్య జన్మించినది. ఐతే వీరి మధ్య తీవ్ర మనస్పర్థలు వచ్చి భార్య భర్తలు గత 5 సం|| నుండి విడివిడిగా జీవిస్తున్నారు. ఐతే వాది తన భర్త ఐన ప్రతి వాది పై పైన పేర్కొన్న కోర్టులోవిడాకులు వేసినది ఐతే ప్రతివాది కావాలని కోర్టు వారి నోటిసులు తీసుకోవడం లేదు కాబట్టి వాది గారు కోర్టులో పేపరు ప్రకటన ద్వారా నోటిసును పబ్లికేషన్ చేయాలని దరఖాస్తు పెట్టుకున్నారు కోర్టు వారు కూడా పేపర్ ప్రకటన ఇవ్వాలని చెప్పినది. కావున ప్రతి వాది గారు తేది: 15-11-2023 రోజున ఉదయం 10:30 గంటలకు పైన పేర్కొన్న కోర్టులో నేరుగా కాని న్యాయవాది ద్వారా గాని తప్పకుండ హాజరు కాగలరని ఈ పేపర్ ద్వారా ప్రకటన ఇవ్వడం జరిగినది.

సం/- **కె. సదన్ కుమార్,** న్యాయవాది
**అడ్వకేట్**
**8వ కాలనీ, సెల్: 9849952580**